సమస్యలపై ప్రత్యేక దృష్టి



మాట్లాడుతున్న డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి

● డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి

దర్శి: గ్రామంలో ఉన్న ప్రతి సమస్యపై ప్రత్యేక దృష్టి సారిస్తా .. ఏ సమస్య ఉన్నా నాతో చెప్పండి.. అన్నీ పరిష్కారం చేస్తా.. మీ అందరికీ అండగా ఉంటా..అని దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అన్నారు. మండలంలోని రాజంపల్లి పంచాయతీ పరిధి అన్నవరప్పాడులో గ్రామస్తులతో శనివారం ఆయన సమావేశమయ్యారు. అనంతరం మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేసి ముస్లింల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. వారి సమస్యలు అర్జీల రూపంలో స్వీకరించారు. బూచేపల్లి శివప్రసాదరెడ్డి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీలకతీతంగా పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించారని చెప్పారు. గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి తేడాను ప్రతి పేదవారు గమనించారన్నారు. పేదలకు ఎటువంటి అవసరం వచ్చినా నేరుగా నా ఇంటికి వచ్చి సమస్య పరిష్కారం చేసుకోవచ్చని చెప్పారు. పేదల సమస్యల పరిష్కారానికి బూచేపల్లి తలుపులు ఎప్పుడూ తీసే ఉంటాయన్నారు. ముస్లింల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అందరూ కలిసి మెలిసి పని చేసి తమ మద్దతు తెలిపి వైఎస్సార్ సీపీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎంపీపీ సుధా అచ్చయ్య, సర్పంచ్ అన్నపూర్ణమ్మ, జేసీఎస్ కన్వీనర్ బత్తినేని వెంకటేశ్వర్లు, విజయ్, బండారు బాబు, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ ఎస్ఎం బాషా, మండల కన్వీనర్ వెన్నపూస వెంకటరెడ్డి, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, కోరె సుబ్బారావు పాల్గొన్నారు.

చంద్రశేఖర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

● మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్

యర్రగొండపాలెం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నియమించిన వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్‌ను జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఆ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలను కోరారు. సీఎం పర్యటన స్థల పరిశీలన కోసం శనివారం ఇక్కడికి వచ్చిన ఆయన వారితో మాట్లాడారు. గత 15 సంవత్సరాలుగా తనకు నియోజకవర్గ ప్రజలు ఎంతగానో గౌరవించారని, రాజకీయ పరిస్థితుల కారణంగా సీఎం తనను కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జిగా నియమించారని, అదేవిధంగా చంద్రశేఖర్ యర్రగొండపాలెం నియోజకవర్గ ప్రజలకు సేవలు అందించటానికి వచ్చారన్నారు. పార్టీ ఆదేశాల మేరకు తాము నియోజకవర్గాలు మారినా ఆయా నియోజకవర్గాలను అభివృద్ధి చేయడంలో వెనకంజ వేయమన్నారు. సేవా దృక్పదం గల చంద్రశేఖర్‌ను 50 వేల మెజార్టీతో గెలిపించి జగనన్నకు కానుకగా పంపాలని ఆయన కోరారు. సమస్యలు ఏమైనా ఉంటే ఆయన దృష్టికి తీసుకెళ్లాలని, తక్షణమే ఆ సమస్య పరిష్కారం అవుతుందన్నారు.

మహాశివరాత్రి మహోత్సవాల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న తాటిపర్తి, చైర్మన్, ఈఓ

త్రిపురాంతకం: శ్రీబాలాత్రిపుర సుందరీదేవి, శ్రీపార్వతి సమేత త్రిపురాంతకేశ్వరస్వామి ఆలయాల్లో జరిగే మహాశివరాత్రి మహోత్సవాల వాల్‌పోస్టర్, ఆహ్వాన పత్రికలను శనివారం ఆవిష్కరించారు. ఆలయాల ఈఓ చెన్నకేశవరెడ్డి, ట్రస్ట్‌బోర్డు చైర్మన్ ఇమ్మడిశెట్టి సుబ్బారావు, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త తాటిపర్తి చంద్రశేఖర్, ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి, సర్పంచ్ పి.వెంకటలక్ష్మి, మాజీ ఎంపీపీ ఆళ్ల ఆంజనేయరెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ శింగారెడ్డి నాగమణి పోలిరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ యల్లారెడ్డి, ట్రస్ట్ బోర్డు సభ్యులు ఆళ్ల వెంకటేశ్వరరెడ్డి, పి.వెంకట రమణమ్మ వెంకటేశ్వర్లు, మన్నవ వెంకటేశ్వర్లు, జి.ఆదిలక్ష్మి వెంకటేశ్వర్లు, యామర్తి శ్రీలత, పార్టీ మహిళా నాయకురాలు సరళ, పార్టీ సీనియర్ నాయకులు ఉడుముల శ్రీనివాసరెడ్డి, దుగ్గెంపూడి వెంకటరెడ్డి, నక్క చిన్న త్రిపురరెడ్డి, శంభిరెడ్డి, ప్రసాద్ పాల్గొన్నారు. అమ్మవారి ఆలయంలో చంద్రశేఖర్ ప్రత్యేక పూజలు చేశారు.

మాజీ మంత్రి బాలినేనిని కలిసిన ఎమ్మెల్యే కేపీ



బాలినేనిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

మార్కాపురంటౌన్: మాజీ మంత్రి ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసుల రెడ్డిని ప్రస్తుత మార్కాపురం ఎమ్మెల్యే, గిద్దలూరు వైఎస్సార్ సీపీ కోఆర్డినేటర్ కేపీ నాగార్జునరెడ్డి ఒంగోలులో ఆయన నివాసానికి వెళ్లి కలిశారు. పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. పార్టీ గెలుపు కోసం తీసుకోవాల్సిన వ్యూహాలపై చర్చించారు. ఎమ్మెల్యే వెంట పొదిలికి చెందిన వైఎస్సార్ సీపీ నేత రమణారెడ్డి ఉన్నారు.

పీడీసీసీ బ్యాంకు ఏర్పాటుతో రైతులకు మేలు



ప్రత్యేక పూజల్లో చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి

పెద్దదోర్నాల: మండల కేంద్రంలో పీడీసీసీ బ్యాంకు ఏర్పాటు చేయడం రైతుల పాలిట వరమని ప్రకాశం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్ వైఎం ప్రసాదరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శనివారం నూతనంగా ఏర్పాటు చేసిన పీడీసీసీ బ్యాంకును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి పత్రాలతో వ్యవసాయ రుణాలతో పాటు ఇతర రుణాలు పొందే అవకాశం తమ బ్యాంకులో ఉందన్నారు. తాము తొమ్మిది వందల కోట్లతో ప్రకాశం జిల్లాలో పీడీసీసీ బ్యాంకుకు సంబంధించిన లావాదేవీలు ప్రారంభించినట్లు చెప్పారు. ఖతాదారులందరూ బ్యాంకులో లావాదేవీలను పెంచి బ్యాంకు అభివృద్ధికి పాటు పడాలని కోరారు. తమ బ్యాంకులో వ్యవసాయ ఆధారిత బంగారు రుణాలను ఒక్కో గ్రాముకు 4400 రూపాయల చొప్పున ఇస్తున్నట్లు తెలిపారు. దీంతో పాటు దీనికి 8.95 శాతం తక్కువ వడ్డీతో ఇస్తున్నట్లు చెప్పారు. తర్లుపాడు, పెద్దదోర్నాల, త్రిపురాంతకం, ముండ్లమూరు, గంగవరం, ఉలవపాడు, పంగులూరు తదితర మండల కేంద్రాల్లో ఏడు కొత్త బ్రాంచీలను ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ప్రారంభిసున్నట్లు తెలిపారు. పండితుల వేద మంత్రాల నడుమ నూతన బ్రాంచిని చైర్మన్ ప్రారంభించారు. సీఈఓ కోటిరెడ్డి, డైరెక్టర్ బాలగురవయ్య, ఏజీఎం బాలాకుమారి, మేనేజర్ సుబ్బయ్య, శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ వెన్నా కాశిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు అమిరెడ్డి రామిరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు గంటా వెంకట రమణారెడ్డి, గుమ్మా యల్లేష్, బట్టు సుధాకర్‌రెడ్డి, అంబటి వీరారెడ్డి, లాలూనాయక్ పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘ ప్రెసిడెంట్‌కు పరామర్శ



సుబ్బారావు ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే అన్నా రాంబాబు

పొదిలి రూరల్: పొదిలి ఆర్య వైశ సంఘం ప్రసిడెంట్, వైఎస్సార్ సీపీ నాయకుడు గునుపూడి చెంచు సుబ్బారావు అనారోగ్యంతో ఒంగోలు సంఘమిత్ర ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న మార్కాపురం సమన్వయకర్త, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు శనివారం ఒంగోలు వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నాడు. పార్టీ జిల్లా పంచాయతీ రాజ్ విభాగం కార్యదర్శి కల్లం సుబ్బారెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి జి. శ్రీనివాసులు, మాజీ ఏఎంసీ చైర్మన్ గుజ్జుల రమణారెడ్డి, గూడూరి వినోద్ ఉన్నారు.

దివ్యాంగునికి ట్రై సైకిల్ పంపిణీ



ట్రైసైకిల్‌ను పంపిణీ చేస్తున్న కృష్ణచైతన్య, నాయకులు

మార్కాపురం: పట్టణంలోని దివ్యాంగునికి ట్రైసైకిల్‌ను ఎమ్మెల్యే అన్నా రాంబాబు తనయుడు అన్నా కృష్ణ చైతన్య పంపిణీ చేశారు. శనివారం మాజీ ఏఎంసీ చైర్మన్ జి. శ్రీనివాసరెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన ట్రైసైకిల్‌ను కార్యాలయంలో పంపిణీ చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, జెడ్పీటీసీ నారు బాపన్‌రెడ్డి, రంగారెడ్డి, బండి క్రిష్టారెడ్డి, ఎస్. నారాయణ, కె. శివారెడ్డి, ఎస్. శివారెడ్డి, రవిచంద్రారెడ్డి, వెంకటేశ్వర్లు, వెంకటరెడ్డి, తుమ్మలు పాల్గొన్నారు.

పలువురికి బూచేపల్లి పరామర్శ



పెద గురవయ్య మృతదేహానికి నివాళులర్పిస్తున్న డాక్టర్ శివప్రసాదరెడ్డి

ముండ్లమూరు: మండలంలోని పులిపాడు, పెద ఉల్లగల్లు గ్రామాల్లో పలు కుటుంబాలను వైఎస్సార్ సీపీ దర్శి ఇన్‌చార్జి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి శనివారం పరామర్శించారు. పులిపాడు గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు ఏటి పెద గురవయ్య అనారోగ్యంతో మృతి చెందగా ఆయన మృతదేహం వద్ద నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. పెద ఉల్లగల్లు గ్రామానికి చెందిన వలంటీర్ సరస్వతి, నాగేశ్వరరావు నాలుగేళ్ల కుమారుడు మృతి చెందగా వారిని పరామర్శించారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్ ముక్కమళ్ల శ్రీనివాసరెడ్డి, వైఎస్సార్ సీపీ కానాల రవికుమార్‌రెడ్డి, ఏరేసి రమణారెడ్డి, ముక్కమళ్ల రమణారెడ్డి, ఉప్పలూరి శ్రీనివాసరెడ్డి, అన్నపురెడ్డి నాగార్జునరెడ్డి, నాయకులు మేడగం రమణారెడ్డి, అన్నపురెడ్డి భిక్షాలురెడ్డి పాల్గొన్నారు.

దర్శి: మండలంలోని తూర్పు చౌటపాలెం వైఎస్సార్ సీపీ నాయకుడు మేడగం గోవిందరెడ్డి శనివారం మృతి చెందారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి గోవిందరెడ్డి మృతదేహానికి పూల మాలలు వేసి ఘన నివాలర్పించారు. ఆయన మృతికి కారణాలు అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

పార్టీ విజయానికి కృషి చేయాలి



సలకనూతలలో మాట్లాడుతున్న పార్టీ నాయకులు

పొదిలి రూరల్: కింద స్థాయి కార్యకర్త నుంచి పైస్థాయి వరకు పార్టీ విజయానికి అంతా కష్టపడాలని వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాసరెడ్డి అన్నారు. మార్కాపురం ఇన్‌చార్జి, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు ఆదేశాల మేరకు శనివారం మండలంలోని మూగచింతల, కొండాయపాలెం, సలకనూతల, మల్లవరం, అక్కచెరువు గ్రామాల్లో పర్యటించి, నాయకులు, కార్యకర్తలతో చర్చించారు. పార్టీ ఆదేశాల ప్రకారం గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబును మార్కాపురం సమన్వయకర్తగా నియమించారని చెప్పారు. రాబోవు ఎన్నికల్లో ఆయన గెలుపు కోసం వైఎస్సార్ సీపీ శ్రేణులు కృషి చేయాలన్నారు. త్వరలో అన్నా రాంబాబు గ్రామాల్లో పర్యటిస్తారని చెప్పారు. కార్యక్రమంలో మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, పలు విభాగాల నేతలు కేవీ రమణారెడ్డి, జి. శ్రీనివాసులు, కల్లం సుబ్బారెడ్డి, గొలమారి చెన్నారెడ్డి, డి. శ్రీనివాసరెడ్డి, గుజ్జుల రమణారెడ్డి, సాయి రాజేశ్వరరావు, కె. నరసింహారావు, సింగారెడ్డి వెంకటేశ్వరరెడ్డి, వినోద్, ఉడుముల వరలక్ష్మమ్మ, ఫిరోజ్, ముక్కు శ్రీను, శాంసన్ పాల్గొన్నారు.

యువకుడి అదృశ్యంపై కేసు



నాగిరెడ్డి (ఫైల్)

తాళ్లూరు (ముండ్లమూరు): మండలంలోని మాధవరం గ్రామానికి చెందిన పాలం నాగారెడ్డి అనే 30 ఏళ్ల యువకుడు అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కృష్ణయ్య తెలిపారు. నాగార్జునరెడ్డి తూర్పుగంగవరంలో ఫర్నిచర్ షాపు నిర్వహిస్తున్నాడు. గత నెల 19వ తేదీన సొంత పని మీద ఒంగోలు వెళ్తున్నట్లు కుటుంబ సభ్యులకు చెప్పి ఇంటి నుంచి బయల్దేరాడు. అప్పటి నుంచి తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పలు ప్రాంతాల్లో బంధువుల వద్ద వెతికారు. ఆచూకీ లేకపోవడంతో శనివారం సోదరుడు రాజశేఖరరెడ్డి ఫిర్యాదు మేరకు నాగార్జునరెడ్డి అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలి

గిద్దలూరు రూరల్: ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాని సంజీవరాయుడుపేట మెడికల్ ఆఫీసర్ సుమయా అన్నారు. పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని నంద్యాల రోడ్డు అర్బన్ పీహెచ్‌సీ నుంచి వైద్య ఆరోగ్య సిబ్బంది పట్టణంలోని పలు వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ నెల 5వ తేదీ వరకు పోలియో చుక్కలు వేస్తారని చెప్పారు. మొత్తం 85 బూత్‌ల్లో 8 మొబైల్ టీమ్‌ల ద్వారా పోలియో చుక్కలు వేస్తున్నట్లు తెలిపారు. డాక్టర్లు షరీఫ్, శ్రీధర్‌రెడ్డి, భార్గవ్‌రెడ్డి, సూపర్‌వైజరు సుధారాణి పాల్గొన్నారు.

తర్లుపాడు: మండలంలోని లింగారెడ్డి కాలనీలో ఆదివారం పల్స్‌పోలియో సందర్భంగా ప్రాథమిక పాఠశాల హెచ్ఎం మౌలాలీ ఆధ్వర్యంలో పల్స్‌పోలియోపై గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రయాణాలు చేస్తున్నప్పటికీ బస్టాండ్ రైల్వేస్టేషన్‌లో పోలియో చుక్కలు వేసే కేంద్రాలు ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు.

కొనకనమిట్ల: మండలంలోని కొనకనమిట్ల, గొట్లగట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు డాక్టర్లు ఎస్పీ బాలయ్య, పృథ్వీ రాజ్ తెలిపారు. 40 కేంద్రాలు, రెండు మొబైల్ టీమ్‌లు, నాలుగు రూట్ మ్యాప్‌లు ఏర్పాటు చేశామన్నారు.

కురిచేడులో కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

కురిచేడు (దొనకొండ): గ్రామాల్లోని రైతులు కందుల కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకుని నాణ్యమైన ధర అందుకోవాలని సొసైటీ బ్యాంక్ మేనేజర్ డి.శ్రీనివాసులు తెలిపారు. మండల కేంద్రం కురిచేడులో కందుల కొనుగోలు కేంద్రాన్ని ఆయన శనివారం ప్రారంభించారు. పీడీసీసీ సూపర్‌వైజర్ ఎం.రవితేజ, సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి నాగిరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, గూడూరి చిన్న కోటేశ్వరరావు పాల్గొన్నారు.

కొనకనమిట్ల: మండలంలోని మూడు గ్రామాల్లో ప్రభుత్వ ఆదేశాల మేరకు కందులు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి ప్రసన్న రంగలక్ష్మి తెలిపారు. శనివారం మండలంలోని నాగరాజుకుంట రైతు భరోసా కేంద్రం వద్ద సొసైటీ చైర్మన్ కామసాని వెంకటేశ్వరరెడ్డి కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. వాగుమడుగు, నాగరాజుకుంట, చినారికట్ల రైతు భరోసా కేంద్రాల వద్ద కందులు కొనుగోలు చేస్తారన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఘర్షణలో ముగ్గురికి గాయాలు

గిద్దలూరు రూరల్: దంపతుల మధ్య తలెత్తిన ఘర్షణలో ముగ్గురికి గాయాలైన సంఘటన మండలంలోని దిగువమెట్టలో శుక్రవారం అర్ధరాత్రి జరిగింది. సీఐ వైవీ సోమయ్య తెలిపిన వివరాల ప్రకారం.. వెంకటేశ్వర్లు అనే వ్యక్తి తన భార్యతో ఘర్షణ పడుతున్న సమయంలో వారి కుమారుడు, బావమర్దులు ఇద్దరు అడ్డు వచ్చినందుకు వెంకటేశ్వర్లు వారిపై కర్రతో దాడి చేసి గాయపరిచాడు. అనంతరం వారిని చికిత్స కోసం గిద్దలూరు ఏరియా వైద్యశాలకు తరలించారు.

విద్యార్థులకు హెల్త్ కార్డుల పంపిణీ

యర్రగొండపాలెం: మండలంలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్య సమాచారం నమోదు చేసేందుకు శనివారం హెల్త్ కార్డులను ఎంఈవోలు ఎం.ఆంజనేయులు, మల్లు నాయక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1 నుంచి 10వ తరగతి వరకు చదివే విద్యార్థుల ఆరోగ్య సమాచారం నమోదు చేసేందుకు ప్రభుత్వం హెల్త్ కార్డులు అందజేస్తోందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులపై వ్యక్తిగత శ్రద్ధ వహించాలని, ఆరోగ్య పరిస్థితులు బాగాలేక విద్యార్థులు రెండు రోజులపాటు బడికి రాకపోతే వెంటనే ఆ విద్యార్థి వివరాలు తెలుసుకొని తిరిగి బడికి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని వారు సూచించారు. మండలంలో మొత్తం 10250 మంది విద్యార్థులకు హెల్త్ కార్డులు పంపిణీ చేసినట్లు వారు తెలిపారు.

వలంటీర్ల సేవలు గుర్తించుకోవాలి

గిద్దలూరు రూరల్: వలంటీర్ల సేవలు గుర్తించుకోవాలని నగర పంచాయతీ కమిషనర్ వి.శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలోని గణేష్ నగర్ సచివాలయం పరిధిలో వలంటీరు సజ్జల అర్చనకు సేవారత్న అవార్డు దక్కిన సందర్భంగా శనివారం సచివాలయంలో వలంటీరులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వలంటీర్లు రాష్ట్ర ప్రభుత్వ యంత్రాగంలో విలీనమై పూర్తి సేవలు అందిస్తున్నారన్నారు. వలంటీర్ల సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నగర పంచాయతీ వైస్ చైర్మన్ ఆర్‌డీ రామకృష్ణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వలి పాల్గొన్నారు.

హైవేపై లారీ దగ్ధం

బేస్తవారిపేట: మండలంలోని పెంచికలపాడు సమీపంలో ఒంగోలు-నంద్యాల జాతీయ రహదారిపై సిమెంట్ లోడు లారీ దగ్ధమైన సంఘటన శనివారం జరిగింది. పల్నాడు జిల్లా కారంపూడి నుంచి వైఎస్సార్ జిల్లా బ్రహ్మంగారి మఠానికి సిమెంట్ బస్తాల లోడుతో వెళ్తున్న టర్బో లారీ టైర్ ఒక వైపున పగిలిపోయింది. ఇనుప చక్రం రోడ్డుపై రాసుకుంటూ వెళ్లడంతో నిప్పు రవ్వలు చెలరేగి టైర్లకు అంటుకున్నాయి. లారీ ఒక వైపు భాగం దగ్ధమైంది. కొద్దిమేర సిమెంట్ బస్తాలు పగిలిపోయాయి. సమాచారం అందుకున్న గిద్దలూరు అగ్నిమాపక దళ సిబ్బంది మంటలంటుకున్నా లారీ పూర్తిగా దగ్ధమవకుండా అదుపులోకి తెచ్చారు.

టెలీకమ్యూనికేషన్‌పై నిరుద్యోగులకు శిక్షణ

కంభం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో టెలీకమ్యూనికేషన్‌పై శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు కో ఆర్డినేటర్ టీపీ నాథన్‌బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 10, ఇంటర్, డిగ్రీ విద్యార్హత కలిగిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తు చేసుకున్న వారికి 3 నెలల పాటు శిక్షణ ఇచ్చి పరిశ్రమల్లో ఉపాధి కల్పించనున్నట్లు పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 8019311043, 7997937174 నంబర్లను సంప్రదించాలని కోరారు.

రంగస్వామి దేవస్థానంలో వేలం పాటలు

రాచర్ల: మండలంలోని జేపీ చెరువు సమీపంలోని నెమలిగుండ్ల రంగనాయకస్వామి దేవస్థానంలో టెంకాయలు, కొబ్బరి చిప్పలు, కాఫీ, టీ, టిఫిన్, క్యాసెట్లు, ఫొటోలు, గాజులు, బొమ్మలు, కూల్‌డ్రింక్స్, గుండం వద్ద ఫొటోలు, ఐస్‌క్రీమ్ అమ్ముకొనుటకు తలనీలాలు, పోగు చేసుకొనుటకు, పాదరక్షలు భద్రపరుచుకొనుటకు లక్ష్మమ్మ వనం సమీపంలోని కాల్యాణ మండపంలో శనివారం ఉదయం 11 గంటలకు దేవస్థానం కార్య నిర్వహణాధికారి బి.రమేష్, దేవస్థానం చైర్మన్ కన్నసాని చిన్న ఓబులేసు అధ్యక్షతన వేలం పాటలు నిర్వహించారు. దేవదాయశాఖ సిబ్బంది రాజేశ్వరావు, రాంబాబు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

Union Bank of India

సింగరాయకొండ బ్రాంచ్, బస్టాండ్ దగ్గర, ట్రంక్ రోడ్డు, ప్రకాశం జిల్లా. ఆం.ప్ర-523101. ఫోన్ : 82100 09657. ఇ-మెయిల్ : ubin0805092@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియజేస్తూ 30 రోజుల ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క నిబంధన 6(2)/8(6) ప్రకారం)

ఏడి నుండి — తేది.26.02.2024

శ్రీ రాజేష్ చక్రవర్తి, ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సింగరాయకొండ బ్రాంచ్ తరఫున SARFAESI యాక్ట్ 54 ఆఫ్ 2002 క్రింద

దిగువ వారికి

విషయము : యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెల్లించవలసిన బకాయి మొత్తము రాబట్టుటకు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ (యాక్ట్ 54 ఆఫ్ 2002) క్రింద మీకు చెందిన ఆస్తిని విక్రయించుట

[illegible]

1) ఋణగ్రహీత(లు)/సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు) : 1) శ్రీ గుండవరపు మోహన రావు, తండ్రి. జి. సుబ్బయ్య, [illegible] 2) శ్రీమతి కొత్తూరి మధురవాణి, భర్త. కె. సత్యనారాయణ, [illegible] 3) శ్రీ [illegible]

రిజర్వు ధర : రూ.11,33,000/- [illegible]
డిమాండు నోటీసు తేది : 20.09.2023 — స్వాధీనత నోటీసు తేది : 01.02.2024

షెడ్యూల్ ఆస్తి వివరములు : [illegible] శ్రీమతి కొత్తూరి మధురవాణి గారికి చెందినది. [illegible]

ఆస్తి యొక్క రిజర్వు ధర : రూ.11,33,000/-

2) ఋణగ్రహీత(లు)/సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు) : 1) శ్రీ తాతు రమేష్ బాబు, తండ్రి. తాతు సింగయ్య, [illegible] ప్రకాశం జిల్లా-523281. 2) శ్రీ [illegible] రవి కుమార్, తండ్రి. వెంకట సుబ్బయ్య, [illegible] సింగరాయకొండ, ప్రకాశం జిల్లా-523101.

రిజర్వు ధర : రూ.14,05,000/- [illegible]
డిమాండు నోటీసు తేది : 26.09.2023 — స్వాధీనత నోటీసు తేది : 12.01.2024

షెడ్యూల్ ఆస్తి వివరములు : ఐటమ్ నెం.1 : ప్రకాశం జిల్లా, సింగరాయకొండ మండలం, [illegible] ప్లాట్ నెం.10, సర్వే నెం.380/1ఏ వద్ద గల 141.33 చ.గజములు [illegible] శ్రీ తాతు రమేష్ బాబు గారికి చెందినది. [illegible]
ఐటమ్ నెం.2 : [illegible] ప్లాట్ నెం.11, సర్వే నెం. 380/1ఏ వద్ద గల 152.7 చ.గజములు [illegible] శ్రీ తాతు రమేష్ బాబు గారికి చెందినది. [illegible]
ఐటమ్ నెం.3 : [illegible] ప్లాట్ నెం.12, సర్వే నెం. 380/1ఏ వద్ద గల 146.6 చ.గజములు [illegible] శ్రీ తాతు రమేష్ బాబు గారికి చెందినది. [illegible]

ఆస్తి యొక్క రిజర్వు ధర : రూ.14,05,000/-

3) ఋణగ్రహీత(లు)/సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు) : 1) శ్రీ [illegible] రమణయ్య, [illegible] ప్రకాశం జిల్లా-523113. 2) శ్రీమతి [illegible] ఇంటి నెం.8-51, పోకూరు గ్రామం, [illegible] ప్రకాశం జిల్లా-523113.

రిజర్వు ధర : రూ.14,60,000/- [illegible]
డిమాండు నోటీసు తేది : 23.07.2023 — స్వాధీనత నోటీసు తేది : 16.12.2023

షెడ్యూల్ ఆస్తి వివరములు : [illegible]

ఆస్తి యొక్క రిజర్వు ధర : రూ.44,60,000/-

4) ఋణగ్రహీత(లు)/సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు) : 1) శ్రీ కొల్లూరి సుధాకర్, [illegible] సింగరాయకొండ గ్రామం, ప్రకాశం జిల్లా-523101. 2) శ్రీ [illegible] ప్రకాశం జిల్లా-523101.

రిజర్వు ధర : రూ.11,05,000/- [illegible]
డిమాండు నోటీసు తేది : 27.09.2023 — స్వాధీనత నోటీసు తేది : 12.01.2024

షెడ్యూల్ ఆస్తి వివరములు : [illegible] శ్రీ కొల్లూరి సుధాకర్ గారికి చెందినది. [illegible]

ఆస్తి యొక్క రిజర్వు ధర : రూ.11,05,000/-

5) ఋణగ్రహీత(లు)/సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు) : 1) శ్రీమతి కోమట్ల లక్ష్మి భారతి, భర్త. కె. రాజశేఖర్ రెడ్డి, [illegible] ప్రకాశం జిల్లా-523101. 2) శ్రీ [illegible] సింగరాయకొండ, ప్రకాశం జిల్లా-523101.

రిజర్వు ధర : రూ.14,92,000/- [illegible]
డిమాండు నోటీసు తేది : 21.09.2023 — స్వాధీనత నోటీసు తేది : 12.01.2024

షెడ్యూల్ ఆస్తి వివరములు : [illegible] శ్రీమతి కోమట్ల లక్ష్మి భారతి గారికి చెందినది. [illegible]

ఆస్తి యొక్క రిజర్వు ధర : రూ.14,92,000/-

6) ఋణగ్రహీత(లు)/సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు) : 1) శ్రీ కోమట్ల ప్రతాప్ రెడ్డి, తండ్రి. కె. రాజశేఖర్ రెడ్డి, [illegible] ప్రకాశం జిల్లా-523101. 2) శ్రీ [illegible] ప్రకాశం జిల్లా-523101.

రిజర్వు ధర : రూ.13,43,000/- [illegible]
డిమాండు నోటీసు తేది : 22.09.2023 — స్వాధీనత నోటీసు తేది : 12.01.2024

షెడ్యూల్ ఆస్తి వివరములు : ప్రకాశం జిల్లా, సింగరాయకొండ మండలం, పాకల గ్రామం, సర్వే నెం.655 మరియు 657 [illegible] శ్రీ కోమట్ల ప్రతాప్ రెడ్డి గారికి చెందినది. [illegible]

ఆస్తి యొక్క రిజర్వు ధర : రూ.13,43,000/-

7) ఋణగ్రహీత(లు)/సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు) : 1) శ్రీమతి [illegible] ప్రకాశం జిల్లా-523101. 2) శ్రీ [illegible] 7-378, [illegible] సింగరాయకొండ, ప్రకాశం జిల్లా-523101.

రిజర్వు ధర : రూ.13,77,000/- [illegible]
డిమాండు నోటీసు తేది : 30.09.2023 — స్వాధీనత నోటీసు తేది : 12.01.2024

షెడ్యూల్ ఆస్తి వివరములు : [illegible] డి.నెం.7-2-111, ప్లాట్ నెంబ.16 మరియు 17, సర్వే నెం.768/1 వద్ద గల 240 చ.గజములు [illegible]

ఆస్తి యొక్క రిజర్వు ధర : రూ.13,77,000/-

8) ఋణగ్రహీత(లు)/సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు) : 1) శ్రీ [illegible] తెలంగాణ-501504. 2) శ్రీమతి [illegible] డి.నెం.3-211, [illegible] సింగరాయకొండ, ప్రకాశం జిల్లా-523101. 3) శ్రీ [illegible]

రిజర్వు ధర : రూ.17,58,000/- [illegible]
డిమాండు నోటీసు తేది : 06.07.2023 — స్వాధీనత నోటీసు తేది : 16.12.2023

షెడ్యూల్ ఆస్తి వివరములు : [illegible] డి.నెం.6-104 [illegible] సర్వే నెం.495/బి లో 230 చ.గజముల [illegible]

ఆస్తి యొక్క రిజర్వు ధర : రూ.17,58,000/-

సం/- ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సింగరాయకొండ బ్రాంచ్